# ప్రపంచ ఎడారీకరణ మరియు కరువు నిరోధక దినోత్సవం17-6- 2026

ఎడారీకరణను ఎదుర్కోవడానికి జరుగుతున్న అంతర్జాతీయ ప్రయత్నాలపై ప్రజలలో అవగాహన కల్పించడానికి, ఎడారీకరణ మరియు కరువు నిరోధక ప్రపంచ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 17న పాటిస్తారు.

**ఇతివృత్తం:** వాతావరణ స్థితిస్థాపకత, ఆహార భద్రత మరియు జీవవైవిధ్యంలో పచ్చిక బయళ్ల కీలక పాత్రను నొక్కిచెబుతూ, "పచ్చిక బయళ్లు: గుర్తించండి. గౌరవించండి. పునరుద్ధరించండి".

**Focus/దృష్టి:** "భూమిని పునరుద్ధరించండి, అవకాశాలను అందిపుచ్చుకోండి!"

**"మన మనుగడ కోసం మనం భూమిపై ఆధారపడుతున్నాం. అయినప్పటికీ, మనం దానిని మట్టి(మురికి) లా నిర్లక్ష్యంగా చూస్తున్నాం."**
**– శ్రీ ఆంటోనియో గుటెర్రెస్,ఐక్యరాజ్యసమితి సెక్రటరీ-జనరల్.**

ప్రపంచ భూ ఉపరితలంలో సగానికి పైగా పచ్చిక బయళ్ళు విస్తరించి ఉన్నప్పటికీ, అవి అత్యంత తక్కువగా అంచనా వేయబడిన పర్యావరణ వ్యవస్థలలో ఒకటిగా మిగిలిపోయాయి. వాతావరణ మార్పు(Climate change), భూక్షయం(Land degradation) మరియు పోటీ భూ వినియోగాల నుండి అవి పెరుగుతున్న ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నాయి. మొత్తం పచ్చిక బయళ్ళలో సగానికి పైగా యిప్పటికే క్షీణించిపోయాయి లేదా ప్రమాదంలో ఉన్నాయి, యిది ఆహార మరియు నీటి భద్రత, వాతావరణ మార్పులను తట్టుకునే సామర్థ్యం మరియు గ్రామీణ జీవనోపాధిని ప్రమాదంలో పడేస్తోంది.

"అంతర్జాతీయ పచ్చిక బయళ్ళు మరియు పశుపోషకుల సంవత్సరంతో"(International Year of Rangelands and Pastoralists-IYRP 2026) పాటుగా, 2026లో జరగబోయే ప్రపంచ వ్యాప్త వేడుక, పచ్చిక బయళ్ళు అందించే కీలకమైన విధులను గుర్తించి, వాటికి విలువ యివ్వడం, తరతరాలుగా వాటిని సంరక్షిస్తున్న సాంప్రదాయ సంరక్షకులను గౌరవించడం మరియు జీవనోపాధిని, పర్యావరణ వ్యవస్థ సేవలను భద్రపరచడానికి క్షీణించిన భూభాగాలను పునరుద్ధరించడం వంటి వాటి ఆవశ్యకత పై దృష్టిని ఆకర్షిస్తుంది.

ప్రతి సంవత్సరం జూన్ 17న జరుపుకునే ఎడారీకరణ మరియు కరువు నిరోధక దినోత్సవం, భూక్షయం(Land degradation) మరియు నీటి ఒత్తిడి /వర్షాభావ పరిస్థితులు పై అవగాహన పెంచడానికి, ఆరోగ్యకరమైన భూమిని రక్షించడానికి మరియు పునరుద్ధరించడానికి చర్యలను సమీకరించడానికి ఐక్యరాజ్యసమితి యొక్క ప్రపంచ వేదిక, ఎడారీకరణ మరియు కరువు నిరోధక దినోత్సవం 2026.

వాతావరణ మార్పులను తట్టుకునే సామర్థ్యం, ఆహార మరియు నీటి భద్రత, జీవవైవిధ్య పరిరక్షణ మరియు పశుపోషక, ఆదివాసీ వర్గాల సాంస్కృతిక గుర్తింపులో ప్రపంచంలోని పచ్చిక బయళ్ల కేంద్ర పాత్రను ఈ ప్రపంచ వ్యాప్త వేడుక ప్రముఖంగా చాటిచెబుతుంది. భూక్షయాన్ని అరికట్టడానికి, కరువును తట్టుకునే సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి మరియు మెట్ట, పచ్చిక బయళ్ల ప్రాంతాలలో నివసిస్తున్న వర్గాలకు మద్దతు యివ్వడానికి కెన్యా దేశం చేస్తున్న నిరంతర ప్రయత్నాలలో దాని నాయకత్వం ప్రతిబింబిస్తుంది .

---

**ఐక్యరాజ్యసమితి యొక్క ఎడారీకరణ మరియు కరువు నిరోధక సంస్థ(UNCCD - బాన్ నగరం, జర్మనీ దేశం),కార్యనిర్వాహక కార్యదర్శి, మేడమ్ యాస్మిన్ ఫౌద్ గారు యిలా అన్నారు:**

**"ఎడారీకరణ మరియు కరువు నిరోధక దినోత్సవం 2026"ను నిర్వహించడం మరియు ప్రపంచంలోని పచ్చిక బయళ్ల పై దృష్టి కేంద్రీకరించినందుకు మేము కెన్యా దేశ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాము. ఈ భూభాగాలు ఆహారం, నీరు, జీవవైవిధ్యం మరియు వాతావరణ స్థితిస్థాపకతకు అత్యంత కీలకమైనవి. ప్రపంచ వ్యాప్తంగా పచ్చిక బయళ్లు పెరుగుతున్న ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఈ కీలక తరుణంలో కెన్యా దేశం నాయకత్వం వహిస్తోంది. వాటి విలువను గుర్తించడం, వాటి సాంప్రదాయ సంరక్షకులను గౌరవించడం మరియు పచ్చిక బయళ్లను తిరిగి ఆరోగ్యవంతంగా మార్చడం ద్వారా, మనం రెండు వందల కోట్లు ప్రజల జీవనోపాధిని బలోపేతం చేయగలము".**

---

"భారతదేశంలో 2019 సంవత్సరం, సెప్టెంబర్ నెలలో ఢిల్లీలో జరిగిన **ఐక్యరాజ్యసమితి యొక్క ఎడారీకరణ మరియు కరువు నిరోధక సంస్థ** సర్వ సభ్యుల సమావేశంలో' భూమిని పునరుద్దరించండి-భవిషత్తును నిలబెట్టుకోండి ' అనే నినాదం పై దృష్టి పెట్టినాధి. ఆ సమావేశంలో మన గౌరవనీయ ప్రధాన మంత్రి, శ్రీ నరేంద్ర మోదీ గారి యొక్క చైతన్యవంతమైన మరియు స్ఫూర్తిదాయకమైన నాయకత్వంలో భారత దేశం అధ్యక్షత వహించిన సమయంలో, 2030 సంవత్సరం నాటికి ఆరు కోట్ల యాభై ఎకరాల క్షీణించిన భూమిని పునరుద్ధరిస్తామని ప్రకటించారు".

ఎడారీకరణను నిరోధించడానికి మన దేశం స్థానిక జాతులతో కలిసి వ్యవసాయ అటవీ పెంపకాన్ని మరియు అడవుల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నది. పెద్ద ఎత్తున వ్యవసాయ అటవీ కార్యక్రమాలను అమలు చేయడం, చెట్లను మరియు పొదలను వ్యవసాయ వ్యవస్థలలో అనుసంధానించడం, నేల సారాన్ని పెంపొందించడం, కోతను తగ్గించడం మరియు ఎడారీకరణను నిరోధించే సూక్ష్మ వాతావరణ పరిస్థితులను సృష్టించడం జరుగుతున్నది.

మనమందరం కూడా ఎడారీకరణ జరగకుండా కలిసికట్టుగా తగిన చర్యలు తీసుకుంటేనే సుస్థిరమైన భవిష్యత్తుకు మార్గం సుగమం అవుతుంది. మరోసారి ఈ సంవత్సరపు యితివృత్తాన్ని **"భూమిని పునరుద్ధరించుకోండి – అవకాశాలను అందిపుచ్చుకోండి" అనే నినాదంతో ముందుకు వెళ్దాం.**

#గ్రామీణ వికాస్ సమితి (GVS), డోర్ నం.6-8-947 ఎన్‌జీఓస్' కాలనీ, తిరుపతి – 517507, ఆంధ్రప్రదేశ్, భారతదేశం.
Ph: 0877 – 2230594 ; 9959452800. E-mail ID: surya.gvsindia@gmail.com : www.grameenaindia.com

స్థలం: తిరుపతి తేదీ: 10-06-2026

*No.of copies:300*